ప్రజాశక్తి

శనివారం 18 ఆగస్టు 2024 5 అనంతపురం

బదిలీలకు గ్రీన్ సిగ్నల్

- 19 నుంచి 31వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశం
- కోరుకున్న ప్రాంతానికి వెళ్లేందుకు అధికారుల ప్రయత్నాలు
- నేతల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈనెల 19వ తేది నుంచి 31వ తేదీలోపు బదిలీలను పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కార్యాలయాల్లో బదిలీల జాతర సాగనుంది. అన్నీ శాఖల్లోనూ ఈబదిలీలు ఉండనుండటంతో ఎవరికి వారు తాము కోరుకున్న చోటుకు చేరుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసుకునేలో పనిలోపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, సవిల్ సప్లయ్, మైనింగ్, ఇంజినీరింగ్ శాఖలో అందరూ, దేవాదాయ, రవాణా, ఇఫ్ఎస్, పరిశ్రమ, విద్యుత్, రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ ఇలా అన్నీ కలిపి 15 శాఖల్లో ఈ బదిలీలు జరుగనున్నాయి. ఇందులో ఎక్సైజ్ శాఖలో మాత్రం సెప్టంబర్ 1వ తేదీ నుంచి బదిలీలు చేపట్టాలని నిర్ణయించింది. తక్కిన అన్ని శాఖల్లోనూ ఆగస్టు 19వ తేదీ నుంచి 31వ తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. బదిలీలకు సంబందించి చేపట్టాల్సిన మార్గదర్శకాలనూ జారీ చేసింది.

బదిలీ మార్గదర్శకాలు ఇలా..

ఐదు సంవత్సరాలు ఒకే చోటు విధులు నిర్వహించిన వారికి విధిగా బదిలీ ఉండనుంది. జీరో సర్వీసు ఉన్న వారు కూడా అభ్యర్థను పెట్టుకోవడానికి అవకాశముంది. అంగవైకల్యం కలిగిన వారు, కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా తీవ్రమైన అనారోగ్య సమస్యలున్నా, భార్యభర్తలిద్దరూ ఉద్యోగం చేస్తుంటే వారిలో దగ్గరగా ఉండే కేంద్రానికి బదిలీల్లో ప్రాధాన్యత కల్పించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. అదే విధంగా ఐటిడిఎ ప్రాంతాల్లో రెండు సంవత్సరాలు పనిచేసిన వారికి కూడా ప్రాధాన్యత ఉండనుంది. ఉద్యోగ సంఘాల్లో పనిచేసే వారికి కూడా కొన్ని మినహాయింపులు ఇచ్చింది.

సిఫారసులకై ప్రదక్షిణలు

రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ఉత్తర్వులివ్వనుందన్న విషయం తెలిసినప్పటి నుంచే ఉద్యోగులు సిఫారసులకై నేతల వద్దకు క్యూ కడుతున్నారు. అధికారికంగా ఉత్తర్వులు శనివారం వచ్చిన నేపథ్యంలో సిఫార్సులపై వారి వద్దకు పెద్దఎత్తున క్యూలు కట్టే పరిస్థితి ఉంది. జీరో సర్వీసు కూడా బదిలీలు ఉంటంతో వారందరూ తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. పలు మండలాల్లో మోస్తరు నుంచి అతి మోస్తారు వర్షాలు కురిశాయి. వర్షం రాకతో వాగులు, వంకలకు జలకళ సంతరించుకుంది. పలు ప్రాంతాల్లో నష్టాలు వాటిల్లాయి. యల్లనూరు, పెద్దపప్పూరు మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పెద్దపప్పూరు, పుట్లూరులో ఇళ్లు కూలాయి. రహదారులు కోతకు గురై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ప్రజాశక్తి-జిల్లా యంత్రాంగం

పుట్లూరులో నీటమునిగిన అరటి తోటను చూపుతున్న రైతు

జోరుగా వర్షం..!

- పలు మండలాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం
- కూలిన ఇళ్లు, పంటలు నష్టం

పెద్దపప్పూరు మండలం మచ్చుకోట గ్రామంలో కూలిన ఇల్లు

పెద్దపప్పూరులో భారీ వర్షం కూలిన ఇల్లు

పెద్దపప్పూరు : మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈదురుగాలితో కూడిన వర్షం రావడంతో ముచ్చుకోట గ్రామంలో సుగుణమ్మ అనే రైతుకు చెందిన 600 అరటికి మొక్కలు నేలకొరిగాయి. తిమ్మని చెరువు వంక భారీగా ప్రవహిస్తోంది. పెద్ద యక్కలూరు గ్రామంలో వర్షానికి అచ్చమ్మ ఇంటి పైకప్పు కూలింది. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెద్దయక్కలూరు ఎస్సీ కాలనీలో ప్రాజెక్టు నుంచి నీటి ఊట ఇళ్లలోకి చేరుతోంది.

శింగనమల నియోజకవర్గంలో

యల్లనూరు, పుట్లూరు : శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా భారీ వర్షం కురసింది. యల్లనూరు, పుట్లూరులో వర్షం తీవ్రత మరింత ఎక్కువగా ఉంది. పుట్లూరు మండల మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కుంటలు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పుట్లూరు నుంచి తాడిపత్రికి ఉదయం 6గం లనుంచి మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. జాజి కొండ వాగు నుంచి నీరు పుట్లూరుకు చేరింది. మండల వ్యాప్తంగా 140 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రామలింగారెడ్డికి చెందిన మిద్దె రెండువైపులా గోడలు కూలాయి. యల్లనూరు మండలంలో 56.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కుంటలు, వాగులు, వంకలు నీటితో పొంగి పొర్లాయి. వర్షం వస్తుండడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. యల్లనూరు నుంచి తాడిపత్రికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి.

యల్లనూరు మండలంలో ప్రవహిస్తున్న నీరు

కొట్టుకుపోయిన చేపల చెరువు

డి.హీరేహాల్ : మండల కేంద్రంలోని అంజిని అనే రైతు సంబంధించిన చేపల చెరువు శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొట్టుకుపోయింది. దాదాపు రూ.50వేల నష్టం వాటిల్లినట్టు రైతు తెలిపారు. భారీ వర్షానికి వంకపొరడడంతో చేపల చెరువుకు గండిపడింది. దీంతో చేపలన్నీ వంకపాలైనట్టు ఆవేదన వ్యక్తం రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చేపలతోపాటు చేపల కోసం నిలువ ఉంచిన దాణా కూడా నీటి పాలవడంతో దాదాపు రూ.50 వేలు వరకు నష్టం వాటిలినట్టు రైతు తెలిపారు.

సూగేపల్లి రహదారి ధ్వంసం

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని సూగేపల్లి, కోనాపురం ప్రధాన రహదారి వర్షం ధాటికి కోతకు గురైంది. శుక్రవారం రాత్రి భారీగా వర్షం రావడంతో సూగేపల్లి గ్రామానికి దగ్గర్లో శ్రీ చన్నమల్లేశ్వర దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి వంక దగ్గర పూర్తిగా ధ్వంసం అయింది. ఈ మార్గం గుండా రాకపోకలు ఎక్కువగా ఉండటంతో వాహనదారులు, బాటసారులు ఇబ్బంది పడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డును మరమ్మతు చేయించాలని సూగెపల్లి, కోనాపురం, కొండాపురం గ్రామస్తులు కోరుతున్నారు.

బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లిలో కోతకు గురైన రహదారి

పుట్లూరు మండలం శనగలగూడూరు గ్రామంలో నీటమునిగిన పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

196 హెక్టార్లలో పంట నష్టం

అనంతపురం : జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దాదాపు 196 హెక్టార్లలో పంట నష్టం జరిగి ఉంటుందని అంచనాలు వచ్చినట్లు జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిఆపరు. ప్రాథమిక నివేదిక ప్రకారం మొక్కజొన్న-89 (హెక్టార్లలో), కంది, వేరుశెనగ-22, ఉద్దులు-15, పత్తి -14, వరి-12, సోయాబిన్-8, 4 హక్టార్లలో పంట నష్టం జరిగిందన్నారు. ఫలితంగా సుమారు రూ.53లక్షల నష్టం అంచనా వేశామన్నారు.

జెడ్పీ సిఇఒగా ఓబుళమ్మ

ప్రజాశక్తి- అనంతపురం అర్బన్

ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ సిఇఒగా ఓబుళమ్మ శనివారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఇన్‌చార్జి సీఈఓ, డీపీఓ ప్రభాకర్ రావు నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను జెడ్పీ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం సిఇఒ అనంతపురంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఇఒ ఓబుళమ్మ

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

అనంతపురం అర్బన్ : లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అనంతపురం రెవెన్యూ డివిజినల్ అధికారి వసంతబాబు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం-1994 పైన వైద్య ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది అవగాహన పెంచుకోవాలన్నారు. స్కాన్ సెంటర్లు నిర్వహిస్తున్న డాక్టర్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు గర్భిణులకు వైద్యసేవలు అందించాలన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మావతి, చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ రవికుమార్, ఆర్‌డిటి సంస్థ డాక్టర్ దుర్గేష్, రెడ్స్ సంస్థ సుశీల, ఐసిడిఎస్ సిడిపిఒ లలితమ్మ, డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్య బోధన అధికారి గంగాధర్, వేణు, వెంకటేష్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ సాగుకు సిద్ధం కండి : ఎడిఎ

అనంతపురం : రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ సాగుకు సిద్ధం కావాలని ఎడిఎ ఎం.రవి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రత్యామ్నాయ సాగు కింద జొన్నలు, కొర్రలు, పెసలు, ఉలవలు, అలసంద వంటి పంటలు సాగు చేయాలన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను రైతులకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ విత్తనాలు కూడా అందించేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. కాగా డివిజన్ పరిధిలోని అనంతపురం మండలంలో 60.4 (మి.మీ)లో, ఆత్మకూరు మండలంలో 88.2, బుక్కరాయసముద్రం మండలంలో 88, గార్లదిన్నె మండలంలో 46.8, కూడేరు మండలంలో 26.4, రాప్తాడు మండలంలో 86.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తలెఇపారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

గుత్తి : తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు పొందిన సిఎస్‌డిటి ఎంకె.సూర్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ శంకర్‌ను తహశీల్దార్ హెచ్.ఓబిలేసు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్లు లలిత, శ్రీలత, ఆర్ఐ సందీప్, వీఆర్వోలు, వీఆర్ఏలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డిపల్లి స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండల పరిధిలోని వడ్డిపల్లి గ్రామంలో స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ మద్దతుతో ఛైర్మన్‌గా ఎగిడి లక్ష్మీదేవి, వైస్ ఛైర్మన్‌గా మన్నల గంగన్నను ఎన్నుకున్నారు. గత పది రోజుల క్రితం జరగాల్సిన ఎన్నిక వాయిదా పడింది. శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ఎంపిటిసి నరసింహారెడ్డి, కృష్ణమోహన్ చౌదరి, సర్పంచి లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచి శివారెడ్డి, నారాయణస్వామి, శ్రీనివాసులు, సిపిఎం నాయకులు రామయ్య పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పాఠశాల కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లతో టిడిపి నాయకులు

2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించాలి

ఆర్థిక శాఖ మంత్రికి రైతుసంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురంకలెక్టరేట్

2023 ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే బీమా సాయం ప్రకటించాలని ఎపి రైతుసంఘం నాయకులు కోరారు. ఈమేరకు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను శనివారం ఎపి రైతుసంఘం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సకాలంలో వర్షాలు రాక సాగు చేసిన పంటలన్నీ నాశనం అయ్యాయన్నారు. దీంతో రైతులు అప్పులపాలయ్యారన్నారు. అప్పులు కట్టలేక కొంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతు ఖాతాల్లో జమచేయాలని, 2023 ఖరీఫ్, రబీ పంటల బీమా ప్రకటించాలని, కరువు నివారణకు ప్రత్యేక నిధులు ప్రకటించాలని, పంటల బీమా పథకం ప్రభుత్వమే నిర్వహించి, దిగుబడి ఆధారిత బీమా అమలు చేయాలని, డ్రిప్పు, స్ప్రింక్లర్లపై జీఎస్టీ రద్దు చేయాలని, జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే జీవో నెంబర్ 22 రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.మధుసూదన్, వి.శివారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.పోతులయ్య, బి.చంద్రశేఖర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుబ్బయ్య, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎపి రైతుసంఘం నాయకులు

సివిల్ సప్లయ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డిఎంకు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సివిల్ సప్లయ్ గోడౌన్‌లో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, ఆఫీస్ సవార్డినేట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఆర్‌వి.నాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు సివిల్ సప్లయ్ డిఎం రమేష్‌రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయ్ గోడౌన్‌లో పదేళ్లుగా అతి తక్కువ వేతనాలతో చిరుద్యోగులు పని చేస్తున్నారన్నారు. ప్రస్తుత నిత్యావసర సరుకులు ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతినెలా 1వతేదీనే జీతాలు చెల్లించాలని, ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలని, గోడౌన్ల దగ్గర విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని, హెడ్ ఆఫీస్‌కి వచ్చినప్పుడు టిఎ, డిఎలు ఇవ్వాలని కోరారు. మహిళా కార్మికులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, కంప్యూటర్ ఆపరేటర్లకు ఇంటర్నెట్ బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ కంప్యూటర్ ఆపరేటర్ల ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు టి.హర్షవర్ధన్, కార్యదర్శి ఎన్.జగదీష్, కోశాధికారి బి.జాకీర్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సప్లయ్ డిఎం రమేష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియులో చేరిన చిరుద్యోగులు

సిఐటియు అనుబంధం సివిల్ సప్లయ్ కంప్యూటర్ ఆపరేటర్స్, ఎంప్లాయీస్ యూనియన్‌లో పలువురు చిరుద్యోగులు చేరారు. ఈ సందర్భంగా ఆర్‌వి.నాయుడు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతున్న సిఐటియులో కార్మికులు, చిరు ఉద్యోగులు చేరడం అభినందనీయమన్నారు.

వైద్యుల నిరసనాగ్రహం

పశ్చిమబెంగాల్‌లో వైద్యురాలు మమితను అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా శనివారం నాడు వైద్యులు, వైద్య సిబ్బంది నిరసనాగ్రహం కొనసాగింది. ఐఎంఎ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలలను మూసివేసి నిరసన తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, సిబ్బంది విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఆస్పత్రుల వద్ద నిరసన ర్యాలీ చేశారు. జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి, హత్య చేసి నిందితున్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

పెద్దపప్పూరు మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న వైద్యులు, వైద్య సిబ్బంది

వార్త 6లో

పల్లె ఉమకు నివాళి

ప్రజాశక్తి-అనంతపురం

మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సతీమణి ఉమ జయంతిని పురస్కరించుకుని శనివారం నగర సమీపంలో ఉన్న పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇందులో భాగంగా కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, కరస్పాండెంట్ పల్లె రఘునాథ్‌రెడ్డి, ట్రెజరర్ పల్లె సింధూరరెడ్డి, తదితరులు కేక్ క్పోం పంచిపెట్టారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి మగాడి వెనక ఖచ్చితంగా ఒక ఆడది ఉంటుందన్నారు. ఇందుకు ఉదాహరణ పల్లె ఉమా అన్నారు. ఎందుకంటే శ్రీబాలాజీ విద్యాసంస్థల్లో వేల మంది విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు ఉత్తమ భార్యగా, తను తకు అండగా ఉన్నందునే రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలిగానన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ విశ్రాంత డిజిపి శంకర్‌రెడ్డి, విశ్రాంత ఆర్ఐఒ పల్లె రామకృష్ణారెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, పీవీకేకే ఐటీ ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, డీన్ సంతోష్‌రెడ్డి, ఏఓ మనోహర్‌రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ వైభవ్, శ్రీ బాలాజీ పీజీ కళాశాలల ప్రిన్సిపాల్లసుబ్బారావు, మన్మదేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న పల్లె రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీసాయి కళాశాలల క్యాంపస్‌లో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సతీమణి పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని సీఈఓ ఎ.శ్రీరాములు ఆధ్వర్యంలో చిత్రపటాన్ని ఉంచి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నకుమార్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలి మృతికి కారణమైన వారిని శిక్షించాలి

జిల్లావ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు

అనంతపురంలో నిరసన తెలుపుతున్న వైద్యులు

ప్రజాశక్తి-అనంతపురం

కొలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నగరంలోని పాతూరులోని సీడీ ఆసుపత్రి వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా గాంధీ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిడి ఆసుపత్రి వైద్యాధికారులు నవీన్, ప్రమోద్, ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎపి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎల్‌టి ఉపాధ్యక్షులు రవిశంకర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ శర్మ, సీనియర్ అనలిస్టు జ్యోతి, జూనియర్ అనలిస్టు మల్లికార్జునగౌడ్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ వీరాంజనేయులు, సావిత్రి, ప్రభావతి, ఉపేంద్రరావు, ఖాదర్‌బాషా, ఎన్‌హెచ్‌ఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, సభ్యులు జయవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, సూర్యనారాయణ, సుమన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాగా వైద్యుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రజారోగ్య వేదిక కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా నగరంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో నిర్వహించిన నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

అనంతపురం కలెక్టరేట్ : కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌ఒ జిల్లా కన్వీనర్ అశోక్, కోక్ కన్వీనర్ సంజీవరాజు డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యను నిరసిస్తూ పిడిఎస్‌ఒ ఆధ్వర్యంలో శనివారం నగరంలో విద్యార్థినులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కోర్టు రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు మల్లీశ్వరి, ఎన్‌వైఎస్ (నవయువ సమాఖ్య) నాయకురాలు మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద టి.సర్కిల్‌కు చేరుకుని మానవహారం నిర్మించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు ప్రియాంక, శ్రీరంగాపురం ప్రభుత్వ వైద్యాధికారి లోకేష్‌కుమార్, సూపర్‌వైజర్లు వెంకటరమణ, విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది సరోజా, నారమ్మ, లక్ష్మీదేవి, ఏఎన్‌ఎం రాధమ్మ, విద్యార్థులు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : డాక్టర్ ఉషారాణి, డాక్టర్ తేజస్విణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకూ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో నీలూరి రుషింగప్ప, నాగరాజు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పామిడి : కోల్‌కత్తాలో వైద్యురాలి హత్యను నిరసిస్తూ శనివారం పట్టణంలోని ఆసుపత్రి నుంచి కొత్త బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శివకార్తీక్‌రెడ్డి, పామిడి సిహెచ్‌సి వైద్యులు కమలాకర్, మహేష్, పద్మలత, ఉదయార్క్, పిహెచ్‌సి వైద్యసిబ్బంది, ఆయూష్ డాక్టర్లు మహబూబ్‌బాషా, మురళి, ఆర్‌ఎంపీ డాక్టర్లు నాగ మల్లారెడ్డి, మస్తానయ్య, గోవిందరాజులు, ఖాన్, మధుసూదన్, శివశంకర్, రాము, మధు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ గంగరాజు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సర్కిల్, బ్యాంకు వీధి గుండా ర్యాలీ సాగింది. ఇందులో భాగంగా బస్టాండ్‌లో మానవహారం ఏర్పాటు చేసిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి లక్ష్మి, పిహెచ్‌ఎన్ చెన్నమ్మ, సూపర్‌వైజర్లు ఈశ్వరమ్మ, జానీరాజ్, ధనుంజయ, శివానంద, ఆనంద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు జ్యోతి, జయంతి ధనలక్ష్మి, యామిని, సచివాలయ మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆదినారాయణమ్మ, బుజ్జమ్మ, లక్ష్మీదేవి, అంజనమ్మ, నందిని, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి, ఎఫ్ఎన్‌ఓ నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పుష్పావతి, ముత్యాలమ్మ, రమాదేవి, సునీత, లక్ష్మీ, వాణి, సుహాసిని, శ్రీదేవి, రామాంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల కేంద్రంలోని వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యురాలిని హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు

రాప్తాడు : మండలంలోని గొందిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఎన్‌ఎస్‌యుఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మంజునాథ్, హరికృష్ణ, సాయి, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : పశ్చిమ బెంగాల్లోని వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం గుత్తిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులు, నర్సులు, సిబ్బంది విధులను బహిష్కరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ యల్లా రాముడు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాయదుర్గంలో ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా రాయదుర్గంలోని ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రభుత్వాసుపత్రి నుంచి వినాయక కూడలి లక్ష్మీబజార్ వరకూ ప్రదర్శన సాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పరిగి మాధవి, వైద్యులు ఉమా మహేష్, మెర్సీ జ్ఞాన సుధా, మోహన్ సాయి, సందేశ్, స్టాఫ్ నర్స్ పారామెడికల్ సిబ్బంది ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కాగా రాయదుర్గం పట్టణంలోని ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యులు కూడా తమ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం వైద్య సేవలు నిలిపివేశారు.

అలాగే సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, సిపిఐ, ఇతర సంఘాల నాయకులు గురుస్వామి, తిప్పేస్వామి, నరసింహులు, దుర్గన్న, నాగరాజు, యోగేంద్ర, ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు శనివారం తమ విధులు బహిష్కరించి నల్లబ్యాడ్జీలు ధరించి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఆసుపత్రి వైద్యులు గంగాధర్, అర్జున్, సాక్షి, సహితి, వినిత, కుముద, రాకెట్ల మెడికల్ ఆఫీసర్ వెంకటేష్ నాయక్, ఉరవకొండ తాలూకా ఎపి హంస కార్యదర్శి నిమ్మల వెంకటేష్, రాఘవేంద్ర, వైద్య సిబ్బంది, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

వర్షం నీరు వృథా కానీయొద్దు

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

వర్షం నీరు చేరిన పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో కురిసిన వర్షం నీరు వృథా కాకుండా పూర్తిస్థాయిలో చెరువులకు చేరేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశించారు. శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసిన నేపథ్యంలో మండలంలోని ఎ.కొండాపురంలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ శనివారం పర్యటించి రైతులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షం కారణంగా వరద నీరు వృథాగా వెళ్తుండటం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పలుచోట్ల కాలువలు గండి పడ్డాయని, వాటిని పూడ్చి చెరువులకు నీరు చేరేలా చూడాలన్నారు. ముఖ్యంగా పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న పాఠశాల భవనంలోకి వర్షం నీరు చేరడంతో రికార్డులు పూర్తిగా తడిసిపోవడాన్ని గమనించి తాత్కాలికంగా విద్యార్థులకు ప్రభుత్వ భవనాల్లో వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా పలు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు అన్నీ పాడై పోవడంతో వారికి నిత్యావసర సరుకులు అందజేసి ప్రభుత్వ సాయం కోసం నివేదికలు పంపాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షాలకు దెబ్బతిన్న పంటలను గుర్తించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఓ యోగానందరెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

గోడను పడగొడుతున్న జెసిబి

పరిహారం చెల్లించకుండా ఇంటిని కూల్చొద్దు..

కూల్చివేతను అడ్డుకున్న బాధితుడు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

30ఏళ్లుగా హక్కు అనుభవం కలిగిన తన ఇంటికి పరిహారం చెల్లించకుండా అధికారులు కూల్చేందుకు యత్నించడం బాధాకరమని ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో ముసలయ్యనాయుడుకు చెందిన సర్వేనెంబర్ 318-సిలో ఉన్న 75సెంట్ల భూమి తాడిపత్రి-ముద్దనూరు ప్రధాన రహదారి ఏర్పాటుకు అధికారులు సేకరించారు. అయితే భూమి సేకరించిన సమయంలో నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా శనివారం ఇంటి నిర్మాణాన్ని కూల్చేందుకు యత్నించగా అడ్డుకున్నామన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

సిఐ వెంకటరమణకు సన్మానం

డి.హీరేహాల్ : రాయదుర్గం రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణను మండల టిడిపి నాయకులు శనివారం శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, ఎంపిటిసి మొండి మల్లికార్జున, తిప్పేస్వామి, మకాశి వెంకటేశులు, వన్నూరుస్వామి, శ్రీరాములు, గంటా వెంకటేశులు, సెట్రు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

వజ్రకరూరు : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలంలోని పొట్టిపాడు గ్రామంలో రైతు కుటుంబాలకు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

20న రేణుకా యల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

పామిడి : స్థానిక నారాయణ స్వామి వీధి వెలసిన ఈనెల 20వ తేదీ మంగళవారం నుంచి గురువారం వరకూ రేణుక యల్లమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పల్లకిలో ఊరేగుతున్న స్వామివారు

లక్ష్మీనరసింహస్వామి పల్లకి ఉత్సవం

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండల పరిధిలోని మల్లాపురంలో వెలసిన విప్లమలై లక్ష్మీ నరసింహస్వామి పల్లకి ఉత్సవం శనివారం భక్తజన సందోహం మధ్య వైభవంగా సాగింది. ప్రతి ఏడాది శ్రావణమాసం రెండో శనివారం నరసింహస్వామికి పల్లకి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం, లక్ష్మీ సమేత స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, ఆకుపూజ, నైవేద్య పూజలు చేశారు. తర్వాత పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అధిష్టించి మేళతాళాలతో ఊరేగించారు. మహ మంగళహారతి తీర్థ ప్రసాద వియోగం గావించారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారులు నరసింహులు, సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, సభ్యులు కమలాక్షుడు, గురునాథరెడ్డి, రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో కురుస్తున్న వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. శనివారం నగర పరిధిలోని 41వ డివిజన్ పరిధిలో మేయర్ పర్యటించారు. ఇందులో భాగంగా డ్రెయినేజీల్లో పూడికతీతతోపాటు, డ్రెయినేజీలు పొంగి రోడ్లపై పేరుకుపోయిన బురదను ప్రత్యేకంగా జేసీబీలను ఏర్పాటు చేసి తొలగించారు. ఈ సందర్భంగా మేయర్ వర్షాలను దృష్టిలో ఉంచుకుని వేగవంతంగా కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలన్నారు. వర్షం నీరు డ్రెయినేజీల్లో ఆటంకం లేకుండా ప్రవహించేలా ఎప్పటికప్పుడు పూడికతీతతోపాటు చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా దృష్టి సారించాలని సూచించారు. మేయర్‌వెంట ఎంహెచ్‌ఓ విష్ణుమూర్తి, వైసిపి నాయకులు రాధాకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిఐ శ్రీకాంత్‌ను కలిసిన జెఎసి నేతలు

అనంతపురం : నగర 2వ పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీకాంత్‌ను ఎపి స్టూడెంట్ జేఏసీ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమం స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్‌యాదవ్, శశి, అభిరామ్, రాజేష్, విజయ్, నరేష్, శివుడు, సాయి, భరత్, తదితరులు పాల్గొన్నారు

వీరాంజనేయులు మృతి బాధాకరం

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్షుడు నాపా వీరాంజనేయులు మృతి బాధాకరమని అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. వీరాంజనేయులు మృతి పార్టీతోపాటు సాంస్కృతిక విభాగానికి తీరని లోటు అన్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు సాంస్కృతిక విభాగానికి అధ్యక్షుడిగా ఉంటూ, పార్టీ నిర్ణయాలను పాటలు, పద్యాల ద్వారా ప్రజల్లో తీసుకెళ్లడంలో అయన సేవలు పార్టీ మరువలేనివన్నారు.

శింగనమల : మండల పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఎం.రామాంజనేయులు మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. రామాంజనేయులు మృతిచెందిన విషయం తెలుసుకున్న సాంబ శివారెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం : మాన్యువల్ స్కావెంజేర్ల జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీలో నలుగురు సభ్యులు ఉంటారని, వారిలో మాన్యువల్ స్కావెంజేర్స్, పారిశుధ్య కార్మికుల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇద్దరు, మాన్యువల్ స్కావెంజేర్స్, పారిశుధ్య కార్మికుల సంఘంలో ఇద్దరు ఉంటారన్నారు. వారిలో ఒకరు మహిళా సభ్యులు కూడా ఉంటారన్నారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాలతో ఈనెల 21వ తేదీలోపు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత కార్యాలయం, దామోదరం సంజీవయ్య భవనంలో సమర్పించాలని కోరారు.

గుండె వైద్యశిబిరానికి స్పందన

గుత్తి : స్థానిక ప్రత్యేక ఉప కారాగారం ఆవరణలో సూపరింటెండెంట్ ఉమహేశ్వరుడు ఆధ్వర్యంలో శనివారం ఉచిత గుండె వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి శ్రీహరి ప్రారంభించారు. తర్వాత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య నిపుణులు రామ్‌కుమార్ బాధితులకు ఇసిజి, రక్త, మధుమేహ నమూనా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సెల్ న్యాయవాది గంగాధర్ కుమార్, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, ఆసుపత్రి మేనేజర్ రమేష్, కోర్టు టైపిస్ట్ సాదిక్, కోటగైడ్ రమేష్, సామాజిక కార్యకర్త ఆటో నజీర్, కళాకారుడు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రాయదుర్గం రూరల్ : మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ రఘు శనివారం ప్రకటనలో సూచించారు. పట్టణంతోపాటు గ్రామాల్లో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. పాతమిద్దెల్లో ఉంటున్నవారు తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. అలాంటి సౌకర్యం లేనివారు పాఠశాలల్లో బస చేయవచ్చన్నారు. అవాంతరాలు ఏర్పడితే తహశీల్దారు కార్యాలయానికి, రెవెన్యూ అధికారులకు తక్షణం సమాచారం అందించాలన్నారు.

'కన్నయ్య' కృషికి కృతజ్ఞతలు : కాలవ

రాయదుర్గం : తుంగభద్ర రిజర్వాయర్‌లో వారం క్రితం కొట్టుకుపోయిన 19వ నెంబర్ గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటు ఏర్పాటు విజయవంతానికి కృషి చేసిన ఇంజనీరింగ్ నిపుణులు కన్నయ్య నాయుడుకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో తాత్కాలిక గేటు ఏర్పాటు చేయడం అద్భుతమన్నారు. ఈ ఏడాది జూలైలోనే టిబి డ్యాం పూర్తి సామర్థ్యంతో నిండటంతో కర్నాటక, రాయలసీమ రైతుల్లో ఎన్నో ఆశలు చిగురించాయన్నారు. అయితే గేటు కొట్టుకుపోవడంతో వారి ఆశలు అడియాశలయ్యాయన్నారు. ఈ సమయంలో ఇంజనీరింగ్ నిపుణులు కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో అధికారులు కష్టపడి వారంలోపు స్టాప్ లాగ్ ఎలిమెంట్లను అమర్చడం అమోఘమన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నార్పల : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అరుణకుమారిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాలసముద్రం సుధాకర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజల, బీసీ కులాల వారి తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు,

తిమ్మంపల్లిలో తహశీల్దార్ పర్యటన

యల్లనూరు : మండల పరిధిలోని తిమ్మంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన కాలనీలను తహశీల్దార్ నాగరాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి నీరు రావడంతో సమస్యల పరిష్కరించాలని కాలనీవాసులు తహశీల్దార్‌ను వేడుకున్నారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ కాలనీలోని వర్షం నీరు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సుజాత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌ఎంసి ఎన్నికలు

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని 2వ విడతలో 8 పాఠశాలలకు విద్యా కమిటీ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్లను నియమించినట్లు మండల విద్యాధికారి ఓబుళపతి, కృష్ణానాయక్, టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తెలిపారు. శనివారం ఆయా పాఠశాలల్లో ప్రభుత్వం విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గుడిపల్లి, యనకల్లు, ఎరడికెర, కోనాపురం, పడమటి కోటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, కోనాపురం, రాయలప్ప దొడ్డి ఎరిడికెర ఉన్నత పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయి. విద్యా కమిటీ చైర్మన్, వైస్ ఛైర్మన్‌లకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

నార్పల్లో మరోసారి వాయిదా

నార్పల : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు కోరం లేక మరోసారి వాయిదా పడ్డాయి. బాలర పాఠశాల బాలికల పాఠశాలల్లో కోరానికి తగిన విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు రాలేదని, ఒంటిగంట వరకూ ఎదురు చూసినా తల్లిదండ్రులు రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నాగేష్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి ఏర్పాట్లు ఉంటాయని మండల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి తెలిపారు. కాగా ఆయా పాఠశాలల వద్ద డీఎస్పీ వెంకట శివారెడ్డి, సీఐ శ్రీధర్, ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి, ఏఎస్‌ఐలు హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాఠశాలల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నార్పల : మండల పరిధిలోని నడిమిదొడ్డి గ్రామంలో విద్యుదాఘాతంతో వెన్నపూస నాగార్జునరెడ్డి (29) శనివారమ మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నడిమిదొడ్డి గ్రామానికి చెందిన చిన్న చెన్నారెడ్డి కుమారుడు నాగార్జునరెడ్డి తన ఇంటి ఆవరణలో బోరు మోటారు ఆన్ చేసే సమయంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన నాగార్జునరెడ్డిని వెంటనే స్థానికులు, బంధువులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తలిపారు. మృతుడికి భార్య ఝాన్సీ, సంవత్సరం కుమారుడు అర్జున్‌రెడ్డి ఉన్నారు. నాగార్జునరెడ్డి మృతితో నడిమిదొడ్డిలో విషాదఛాయలు అలముకున్నాయి.

భార్య మృతిపై భర్త ఫిర్యాదు

పుట్లూరు : మండలంలోని మడ్డిపల్లి గ్రామానికి చెందిన జయలక్ష్మమ్మ (40) మృతిపై ఆమె భర్త శ్రీనివాసరెడ్డి శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ హేమాద్రి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. తన భార్య నుదుటిపై రక్తగాయం ఉండటంతో కొట్టంలో ఉన్న సిమెంట్ ఇటుక పిల్లర్ పడి చనిపోయిందా.. ఇతర కారణాల వల్ల చనిపోయిందో అనుమానం ఉందని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఫోన్ చేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

అనంతపురం కలెక్టరేట్ : నగరంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో కొన్నిచోట్ల బురుద పేరుకుపోవడంతో స్థానికులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఫోన్ చేసి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శనివారం ఉదయం మున్సిపల్ సిబ్బందిని వివిధ కాలనీలకు పంపి శుభ్రం చేయించారు. మరో మూడు రోజులపాటు వర్ష సూచన ఉండటంతో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎక్కడైనా చెట్లు కూలిపోయినా లేదా విద్యుత్ పోల్స్ దెబ్బతిన్నా వెంటనే మరమ్మతులు చేయాలన్నారు.

ఘనంగా ప్రభవ-2024

శింగనమల : బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం గ్రామం వద్ద ఉన్న ఎస్‌ఆర్‌ఐటి కళాశాలలో ప్రభవ-2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. ముందుగా శిరీషా, సమంత, సాహితీ ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైంది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు జి.బాలకృష్ణ, ఐక్యూఎసి డైరెక్టర్ సాయి చైతన్యకిషోర్, హ్యూమానిటీస్, సైన్స్ విభాగాధిపతి గురుసిద్దప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఓటీ పరీక్షల్లో 'శ్రీచైతన్య' ప్రతిభ

అనంతపురం : ఓటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ తబస్సుమ్ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో పరుగులు తీస్తూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే ఎలాంటి లక్ష్యాన్ని అయినా చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Cummins Sales and Service India

Public Notice

This Notice is hereby given that, Cummins India Ltd. (Distribution Business Unit), having its Registered Office at Cummins India Office Campus, Tower A, 5th Floor, Survey No. 21, Balewadi, Pune 411045, and its Distribution Business Unit at Cummins India Office Campus, Tower A, 3rd Floor, Survey No. 21, Balewadi, Pune 411 045 is pleased to announce that effective **16 August, 2024, Srinivasa Sales & Service Private Limited (CIN U51505AP2009PTC062955)** who is an authorized dealer of Cummins India Limited ["Cummins"] to offer Cummins products & after-sales services on a non-exclusive basis in the additional authorized locations as below:

Ananthapur, Annamayya, Chitoor, Kadapa, Kurnool, Nandyal, Sri Potti Srimuli Nellore, Sri Sathya Sai, Tirupati and YSR in the State of Andhra Pradesh.

Registered Office Address of Srinivasa Sales & Service Private Limited:
32-2-6, Dr No 32-9-17,17A, Madhu Malaxmi Complex, Mogulrajpuram, Vijayawada – 520010

New location office details
Address for Kadapa: D.No.1/2112-3,Opp. Narayana English Medium School, Prakash Nagar, Kadapa -516004

Contact person:
- **Mr. M Venugopal**
  Head of Dealership, **Mobile No:** 9866154444
  Email id: hod@srinivasaservices.com
- **Mr. E. U. Atul Krishna**
  Territory Head, **Mobile No:** 8754666628
  Email id: Atul@srinivasaservices.com

With this change, **Srinivasa Sales & Service Pvt. Ltd.** shall be the authorized dealer of Cummins Cummins India Ltd. (Distribution Business Unit) in the above-mentioned authorized locations.

సాగునీటిపై అలసత్వం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నిత్యం దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ప్రకృతి శాపంతోపాటు, పాలకుల శాపమూ వెంటాడుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగుభూమి 23 లక్షల ఎకరాలకుపైగా ఉంటే అందులో రెండున్నర లక్షల ఎకరాల్లోపే నీటి వసతి ఉంది. పది శాతం భూమి కూడా సాగునీరు లేదు. దీంతో నిత్యం వర్షంపై ఆధారపడి పంటలు సాగు చేసుకునే పరిస్థితి. ఆ వర్షం కూడా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు రాదో కూడా తెలియని స్థితిలో నిత్యం నష్టాలనే రైతాంగం ఎదురు చూస్తూ వస్తున్నారు. వచ్చే కొన్ని సాగునీటి వనరులపైనా అంతులేని నిర్లక్ష్యం కనిపిస్తోంది. దీంతో అవకాశమున్నా నీటిని సక్రమంగా వాడుకోలేకపోతున్నారు. ఈ ఏడాది ఇది స్పష్టంగానూ కనిపించింది. ఈ ఏడాది అటు తుంగభద్ర, ఇటు శ్రీశైలం రెండు జలాశయాలు జులై నెలలో నిండి గేట్లు కూడా ఎత్తారు. ఇదే సమయంలో అనంతపురం జిల్లాలో మాత్రం తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో రైతులు పంటలు సాగు చేసుకోలేని పరిస్థితి నెలకొనింది. ఈ మయంలో వృథాగా నదుల్లోకి పోతున్న నీటిని అయినా జిల్లాకు తెచ్చుకుని వాడుకునేందుకు వీల్లేకుండా పోయింది. శ్రీశైలం నిండిపోతున్నా హంద్రీనీవాకి నీరు ముందుగానే తీసుకోలేకపోయారు. హంద్రీనీవా కాలువలో రహదారి వేయడంతో అది క్లియర్ చేయడానికి చాలా సమయమే పట్టింది. అది క్లియర్ చేశాక ఇప్పుడు కొద్దికొద్దిగా నీళ్లు వస్తున్నాయి. వాస్తవానికి హంద్రీనీవా ప్రవాహ సామర్థ్యాన్ని 1800 క్యూసెక్కుల నుంచి ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతామని గత ప్రభుత్వం హామీనివ్వడమే కాకుండా టెండర్లు సైతం పిలిచింది. కాని పనులు ప్రారంభించలేదు. దీంతో ఇప్పటికీ 1800 క్యూసెక్కుల నీటినే తీసుకోవాల్సి వస్తోంది. ఆరు వేల క్యూసెక్కులకు పెంచిఉంటే రెండు రోజులకు ఒక టిఎంసి చొప్పున జిల్లాకు నీరొచ్చి ఉండేది. ఇప్పుడు ఒక టిఎంసి రావాలంటే కనీసం పది రోజులకుపైగా సమయం పడుతోంది. వృథాగా నదిలో పోతున్న సమయంలోనూ అదనంగా జిల్లాకు నీరు తీసుకోలేకపోతున్నారు. ఇక తుంగభద్ర పరిస్థితి వేరే చెప్పక్కర్లేదు. ఇది ఒక రకంగా జిల్లాకు జీవనాడి. అటుతాగు, సాగునీటి అవసరాలే తీర్చే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు నిర్వహణ వైఫల్యంతో ఒక గేటు కొట్టుకుపోయి నీరంతా వృథా అయ్యింది. ఈ వృథా సమయంలలోనూ అదనంగా జిల్లాకు నీళ్లు తీసుకోలేకపోతున్నారు. ఎందుకంటే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పరిస్థితి అదే విధంగా ఉంది. దీని ప్రవాహ సామర్థ్యం రెండు వేల క్యూసెక్కులు తీసుకుంటే కాలువ గట్లు తెగిపోయి ఎక్కడివక్కడ గండ్లు పడే అవకాశముండటంతో 1600 క్యూసెక్కులోపే నీరు తీసుకుంటున్నారు. ఇలా ప్రకృతి వైపరిత్యాలు ఒకవైపు దెబ్బతీస్తుండగా, పాలకుల నిర్లక్ష్యం రైతాంగానికి తీరని నష్టం చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు సాగునీటి రంగంపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఈ వారంలో వర్షాలు పడటం ఆనందించదగిన అంశం. జులై నెలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులను చవిచూసిన జిల్లాలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ప్రధాన పంటల సాగుకు సమయం మించిపోయినప్పటికీ ఇతర పంటలకు, భూగర్భ జలాలకైనా ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతులు ఆశిస్తున్నారు. ఈ వారంలో అనంతపురం జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ బదిలీ చర్చనీయాంశమైంది. ఆయన స్థానంలో కొత్త ఎస్పీ జగదీశ్‌ను నియమించారు. మురళీకృష్ణ బదిలీపై వచ్చి నెల తిరగకుండానే బదిలీ అవడం గమనార్హం.